ఇసుక డంపు గుర్తింపు

భీమారం, ఫిబ్రవరి 6 : మండలం లోని ఎల్కేశ్వరం శివారు ప్రాంతంలో దాదాపుగా 30 ట్రాక్టర్ల ఇసుక డంపును గుర్తించినట్లు రెవెన్యూ అధి కారులు తెలిపారు. ఆర్ఐ స్రవంతి తో పాటు పోలీస్ సిబ్బంది ఇసుక డంపును పరిశీలించారు. ఇసుకను హైదరాబాద్ పట్టణానికి తరలించను న్నట్లు విశ్వసనీయ సమాచారం దీనిపై తసీల్దార్ విశ్వంబర్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరగా ఇసుక డంపు ను పట్టు కుంది నిజమేనని తెలిపారు. వీఆ ర్వోలు, వీఆర్ఏలు సిబ్బంది లేర ని దానికి కాపలా ఉండలేమని తెలిపారు. మైనింగ్ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

ట్రావెల్స్ సంస్థలపై కేసు

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 6: ఓవర్ లోడ్‌తో వెళ్తున్న 3 ప్రైవేట్ బస్సులను మంచిర్యాల జిల్లా రవాణా శాఖ అధి కారులు తనిఖీ చేసి కేసులు బుక్ చేశారు. మంగళవారం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం డీటీవో లెక్కల కిష్టయ్య ఆదేశాల మేరకు మందమర్రి టోల్ ప్లాజా వద్ద మంచి ర్యాల సీనియర్ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ గుర్రం వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు సోమవారం రాత్రి నిర్వహించారు. కంకర్ అనే ట్రావెల్స్ సంస్థకు చెందిన బస్సును తనిఖీ చేయడగా 45 మందికి గాను 80 మంది, దూబే సంస్థకు చెందిన బస్సులో 22 మందికి గాను 61 మంది, తోమర్ సంస్థకు చెందిన బస్సులో 32 మందికి గాను 84 మంది పరిమితికి మించి ప్రయాణిస్తు న్నట్లు తెలిపారు. వీరంతా వివిధ రాష్ట్రాల నుంచి తెలంగాణకు వచ్చిన వలస కూలీలుగా గుర్తించినట్లు తెలి పారు. పరిమితికి మించి ప్రయాణికు లను తరలిస్తున్నందుకు ఓవర్ లోడ్‌తో వెళ్తున్న కేసులు నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాని స్టేబుల్ రవికుమార్, హోంగార్డులు రవి, నరేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All
CHANGE OF NAME
★ I, SARDAR KHAN, S/o. Alam Khan (Old), R/o. 24-135, Ashok Road, Mancherial-504 208, TS. Changed My Name as MOHAMMED SARDAR KHAN, S/o. Mohammed Alam Khan (New).
NT-311077
★ I, KOMARI CHANDRAKALAVATHI (Old), R/o. 6-12, Market Road, Mancherial-504 208, TS. Changed My Name as KOMARI CHANDRAKALA (New), W/o. Komari Sridharbabu.
NT-311077
★ I, LALOLLA RANJEETHA, W/o. Lalolla Bhasker Reddy, R/o. 5-2, Kadthal, Nirmal, TS, have Changed My Name as LOKA RANJITHA.
NT-311076
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- కార్యకర్త కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

కాసిపేట, ఫిబ్రవరి 6 : కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. కాసిపేట మండ లంలోని దేవాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్య కర్త బైరి నరేశ్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ఇన్సూ రెన్స్ ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా నరేశ్ భార్య సంధ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు బొల్లు రమణారెడ్డి, మడావి అనంతరావు, అట్టిపల్లి శ్రీనివాస్, వడ్లూరి మల్లేశ్, కైలాస్, భగీ రథ్ తదితరులు పాల్గొన్నారు.


ఇన్సూరెన్స్ చెక్కును అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

పోస్టల్ ఇన్సూరెన్స్‌పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న జిల్లా పోస్టల్ శాఖ మేనేజర్ సాగర్

వేమనపల్లి, ఫిబ్రవరి 6 : మండలంలోని జిల్లెడ, నాగారం గ్రామాల్లో ఇండియన్ పోస్టల్ ఇన్సూరెన్స్‌పై మంగళవారం మంచిర్యాల జిల్లా పోస్టల్ శాఖ మేనేజర్ సాగర్ ప్రజ లకు అవగాహన కల్పించారు. పోస్టల్ ఇన్సూరెన్స్‌పై అవ గాహన కల్పించారు. అనంతరం 50 మందికి ఇన్సూరెన్స్ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లెడ బీపీఎంలు రాజే శ్వర్‌రెడ్డి, సాంబయ్య, శ్రీలేఖ , ప్రజలు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్

హాజీపూర్, ఫిబ్రవరి 6 : ఆశ కార్యకర్తల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వ ర్యంలో ఫిబ్రవరి 16న నిర్వహించనున్న సమ్మె నోటీసును మండలంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలికి అంద జేశారు. ఈ కార్యక్రమంలో యూని యన్ నాయకురాలు శోభ, నాయకులు పద్మ, సునీత, రాణి, గురులక్ష్మి, మమత, కవిత, అపర్ణ, లలిత తదిత రులు పాల్గొన్నారు.

కన్నెపల్లి, భీమిని మండలాల అభివృద్ధికి కృషి

- సమస్యలు పరిష్కరిస్తా
- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

కన్నెపల్లి, ఫిబ్రవరి 6 : కన్నెపల్లి, భీమిని మండలా లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మంగళవారం భీమిని, కన్నెపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. భీమిని లోని వీగాం, కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్ , టేకులపల్లి, పోలంపల్లి, గొల్లగట్టు, సుర్జాపూర్ గ్రామాల్లో సుమారు రూ. 1.85 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. కన్నెపల్లి సబ్‌స్టేషన్ నుంచి ముత్తాపూర్, రెబ్బెన, జజ్జ రవెల్లి, జన్కాపూర్ గ్రామం వరకు రూ.2.25 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు మాధవరపు నరసిం హరావు, పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రామాం జనేయ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీగాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

క్రికెట్ టోర్నీ విజేత బోయపల్లి జట్టు

క్రికెట్ పోటీలో విజేతగా నిలిచిన బోయపల్లి జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న నాయకులు

తాండూర్, ఫిబ్రవరి 6 : తాండూర్ మండల కో ఆప్షన్ మెంబర్ కీ.శే నజ్జీఖాన్ స్మారకార్థం జనవరి 26న అభిమానులు, నజ్జీఖాన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ మంగళవారం ముగిసింది. విజేత జట్టు బోయపల్లికి రూ. 20వేలు, ట్రోఫీ, రన్నర్ టీం శివాజీ జట్టుకు రూ.10 వేలు ట్రోఫీని జడ్పీటీసీ సాలిగామ బాన య్య, ఎంపీటీసీ సిరంగి శంకర్, నజ్జీఖాన్ బ్రదర్స్, స్నేహితులు బాబుభాయ్ అందజే శారు. ఈ కార్యక్రమంలో తాండూర్‌కు చెందిన నాయకులు, క్రీడాకారులు, నజ్జీ ఖాన్ అభిమానులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

చెన్నూర్, ఫిబ్రవరి 6: చెన్నూర్ పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మున్సి పాలిటీ కౌన్సిలర్ రేవెల్లి మహేశ్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ పోటీల్లో 18 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో విజేత లుగా నిలిచే జట్లకు ప్రథమ బహుమతిగా రూ 5,000, ద్వితీయ బహుమతిగా రూ. 2 వేల నగదుతో పాటు షీల్డ్‌లను అందజేయ నున్నట్టు నిర్వాహకులు తిరుపతి సురేశ్, గుడిమల్ల రమేశ్, మేకల వెంకటేశ్, ఉదయ్, శ్రావణ్, అజయ్, పవన్, మదన్, బన్ని, లక్ష్మణ్ తెలిపారు.

గృహజ్యోతి పథకం కోసం వివరాల సేకరణ

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 6: రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం మీటర్ రీడింగ్ చేసే సమయంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్దిదారుల వివరాల సేక రణ కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ఎస్ఈ శేషారావు మంగ శవారం ప్రారంభించారు. తెల్లరంగు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఫోన్‌నంబర్లను సిబ్బంది రాసుకుంటున్నారు. ఇండ్ల లో కిరాయికి ఉండే వారికి తెల్లరేషన్ కార్డు ఉంటే వారి వివ రాలను కూడా సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ రేగుంట స్వామి, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి భీమారం మండలంలో..

భీమారం, ఫిబ్రవరి 6 : నేటి నుంచి గృహజ్యోతి సర్వేను మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, సర్వీస్ నంబర్, మొబైల్ నంబర్ సర్వే అధికారులు వచ్చినప్పుడు తెలుపాలని సూచించారు. ఈ నెల 7 నుంచి 15 తేదీ వరకు గ్రామ స్థాయిలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వివరాలను సేకరిస్తున్న ఎస్ఈ శేషారావు

సర్వేకు సహకరించాలి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 6: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న గృహజ్యోతి పథకం సర్వేకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ డీఈ రాజన్న తెలిపారు. మంగళవారం విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో ఏడీ, ఏఈలతో సమావేశం నిర్వహించారు. వినియోగదారులు తమ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, మొబైల్‌నంబర్ వివరాలను బిల్లింగ్ ఆపరేటర్‌కు అందించాలని సూచించారు.

ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి

భీమారం, ఫిబ్రవరి 6 : మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మండలం లోని కాంగ్రెస్ నాయకులు కలెక్టర్ బదావత్ సంతోష్‌ను మంగళవారం కలిసి వినతి పత్రం అందజేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఆవి డపు రవి తేజ, ఈర బోయిన భానేశ్, సందనవేణి అజయ్, ఎడ్ల ప్రభాకర్, మాటేటి సాగర్, ఆవిడపు మహేశ్, కొక్కుల నరేశ్ తదితరులున్నారు.

సింగరేణి

ఉత్పత్తి పెంచితేనే సంస్థకు లాభాలు

- శ్రీరాంపూర్ ఏరియా ఎస్వోటూ జీఎం రఘుకుమార్

మాట్లాడుతున్న ఎస్వోటూజీఎం రఘుకుమార్

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 6 : సింగరేణిలో మరింత ఉత్పత్తి, ఉత్పా దకత పెంచితేనే సంస్థకు, కార్మికులకు లాభం చేకూరుతుందని ఎస్వోటూజీఎం రఘుకుమార్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్పీ 1గనిపై డీవైజీఎం గోపాల్‌సింగ్ ఆధ్వర్యంలో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం నిర్వహించారు. కార్మికులకు సంస్థ లక్ష్యాలు, ఉత్పత్తి, రక్షణ, సంక్షేమంపై ప్రొజె క్టర్ ద్వారా అవగాహన కల్పించారు. కార్మికులచే రక్షణ సూత్రాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, మేనేజర్ విజయ్‌కు మార్, ఏజీఎం చంద్రశేఖర్‌రెడ్డి, డీవైజీఎం అరవిందరావు, చిరం జీవులు, ఏఎస్వో శ్రీధర్‌రావు, శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్ రావు, ఎస్ఈ కిరణ్‌కుమార్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీ సర్ చంద్రమౌళి, వెల్ఫేర్ ఆఫీసర్ రాజు, నాయకులు కొము రయ్య, దాడి రాజయ్య పాల్గొన్నారు.

కాసిపేట గనిపై..

ప్రతిజ్ఞ చేస్తున్న సింగరేణి అధికారులు, ఉద్యోగులు

కాసిపేట, ఫిబ్రవరి 6 : మందమర్రి ఏరియాలోని జీఎం, కమిటీ చైర్మన్ మనోహర్, ఎస్వో టూ జీఎం, కన్వీనర్ రాజేశ్వర్ రెడ్డి కాసి పేట 1వ గనిలో మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ సమావేశం నిర్వ హించారు. ఉత్పత్తి ఉత్పాదకత, యంత్రాల వినియోగం, సంక్షేమ, ఆర్థిక విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఐ టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్, సీఎంవోఏఐ అధ్యక్షులు పైడిశ్వర్, ఏజీఎం నాగరాజు, డీజీఎంలు ఆర్‌వీఎస్‌కే ప్రసాద్, రాజన్న, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, గని మేనేజర్ అల్లావుద్దీన్, సేఫ్టీ ఆఫీసర్ సునీల్, ఉద్యోగులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని సీఎంకు వినతి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 6 : సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు డీ బ్రహ్మానందం ఆధ్వర్యంలో కార్మికులు హైదరాబాద్ ప్రజావా ణిలో సీఎంకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సింగరేణిలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, వారి వేతనాల పెంచి సమస్యలు పరిష్కరించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంతెన లక్ష్మణ్, నెదురి నర్సమ్మ, ఎరగొక్కుల నారాయణ, పంగ శంఖర్, వేల్పుల రాములు, రాజేందర్, పద్మ, రాచర్ల రాజకళ, రౌతు లక్ష్మీ, జ్యోతి, సుగుణ, సాయమ్మ, దివ్య పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు సన్మానం

మాజీ సర్పంచ్ గుర్రం శిరీషాగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

జన్నారం, ఫిబ్రవరి 6 : మండలంలోని దేవునిగూడకు చెందిన మాజీ సర్పంచ్ గుర్రం శిరీషను గ్రామస్తులు పూలమాలు వేసి శాలువా కప్పి సన్మానించారు. పలువురు మాట్లాడారు. ఐదేళ్లలో అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేయడంతో ప్రతి రోజూ చెత్తను ట్రాక్టర్ ద్వారా తొలగించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 6: మంచిర్యాల జిల్లా కేంద్రంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం శివాజీ విగ్రహ సాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు కర్ణకంటి రవీందర్ మాట్లాడుతూ ఈ నెల 19 లోపు పట్టణంలోని లక్ష్మి టాకీస్, ఐబీ, అర్చనా టెక్స్ చౌరస్తా, వైశ్యభవన్ వద్ద బైపాస్‌రోడ్‌లో ఏదో ఒక చోట స్థలం కేటాయిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులున్నారు.

నీల్వాయిలో ప్రత్యేకాధికారి పర్యటన

వేమనపల్లి, ఫిబ్రవరి 6 : మండలంలోని నీల్వాయి గ్రామంలో మంగళవారం ప్రత్యేకాధికారి, ఎంపీవో శ్రీపతి బాపురావు పర్య టించారు. పారిశుధ్య పనులు, మిషన్ భగీరథ ట్యాంకులను, నర్స రీలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ గ్రామం లో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించాలని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని సూచించారు. నర్సరీల్లో మొక్క లను సంరక్షించాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్ తదితరులున్నారు.

పారిశుధ్య పనుల్లో అలసత్వం చేయవద్దు

తాండూర్, ఫిబ్రవరి 6 : పారిశుధ్య పనుల్లో అలసత్వం ప్రదర్శిం చరాదని తాండూర్, మాదారం ప్రత్యేకాధికారులు ప్రవీణ్‌కు మార్, వీవీఆర్‌కేడీ ప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు. తాండూర్, మాదారంలో పారిశుధ్య పనులు పరిశీలించిపలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు తపాస్‌కుమార్, సౌందర్య, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

విపత్తులను ధైర్యంగా ఎదుర్కోవాలి

తాండూర్, ఫిబ్రవరి 6 : విపత్తులు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదు ర్కోవాలని ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ విజయవాడ కమాం డెంట్ బీటెన్‌సింగ్ అన్నారు. మంగళవారం స్థానిక సురభి ఫంక్షన్ హాల్‌లో పాఠశాలల విద్యార్థులకు, ప్రజలకు జాతీయ విపత్తు ప్రతి స్పందన దళం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, వరదలు, విపత్తులు, రోడ్డు ప్రమా దాలు, ఆకస్మిక గుండెపోటు తదితర ప్రమాదాలు సంభవించిన ప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, ఎంపీడీవో ప్రవీణ్‌కుమా ర్, ఎంఈవో వాసాల ప్రభాకర్, ఎస్ఐ రాజశేఖర్, విద్యా భారతి హైస్కూల్ కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్, ఉపాధ్యాయ బృందం, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 6 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళ వారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంగ చక్రపాణి ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రీకాంత్ సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు టూత్ పేస్ట్‌లు, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య, డాక్టర్ ఖయూమ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రపాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన ఉండాలి

భీమారం, ఫిబ్రవరి 6 : భూసార పరీక్షలపై ప్రతి రైతుకూ అవగాహన కలిగి ఉండాలని ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, జగిత్యాల చివరి సంవత్సరం విద్యార్థి ముత్యం తిరుపతి సూచించారు. మండలంలోని ఆరెపల్లిలో భూసార పరీక్ష ప్రాముఖ్యతపై మంగళవారం అవగాహన కల్పించారు. అధికారులు సూచించిన ప్రకారం వ్యవసాయ భూమిలో మట్టిని సేకరించి ఇస్తే వ్యవసాయ కళాశాల ల్యాబ్ నందు పరీ క్షించి పోషకాల లభ్యతతో పాటు రైతు సాగు చేయు పంటలకు అనుగు ణంగా వాడాల్సిన ఎరువుల వివరాలను సాయిల్ హెల్త్ కార్డు రూపంలో ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో రైతులు పెద్దపల్లి తిరుపతి, రాంచందర్, కృష్ణం రాజు, రాములు, లచ్చన్న తదితరులున్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 6 : రోడ్డు భద్రత నియమ నిబం ధనలు ప్రతి ఒ క్కరూ పాటిం చాలని మంచి ర్యాల మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆర్టీవో కార్యాలయంలో వాహ నదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మందమర్రిలో..

అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ

మందమర్రి, ఫిబ్రవరి 6: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మందమర్రి పట్టణంలోని టోల్‌ప్లాజా రెస్ట్ కాంప్లెక్స్‌లో నేషనల్ హైవే డ్రైవర్లకు, భారీ వాహనాల డ్రైవర్లకు మంగళవారం సేఫ్టీ ఆఫీసర్ ప్రేమ్ రావత్ ఆధ్వర్యంలో టోల్ ప్లాజా మేనేజర్ సునీల్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ యోగే శ్వర్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య, కానిస్టేబుల్ రాము, రవి, హోంగార్డులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

భీమారం, ఫిబ్రవరి 6 : విద్యార్థులు మరిన్ని ఆటలు ఆడి ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఎస్ఐ రాజావర్ధన్ తెలిపారు. భీమారం మండలంలోని పోలంపల్లిలో పెరల్ అఫ్ ఇండియా విద్యార్థులు తమిళనాడులో జనవరి 27, 28 తేదీల్లో స్కేటింగ్ మీట్‌లో మంచి ప్రదర్శన కనబరిచి రెండు సీల్వర్ ఒక బ్రాంచ్ పతకాలు సాధించారు. నస్పూర్ కాలనీలో జరిగిన అండర్-8, 9, 12, 14 పోటీల్లో లాంగ్ జంప్‌లో గోల్డ్ మెడల్, వంద మీటర్ల పరుగు పందెంలో గోల్డ్, సీల్వర్, మంచిర్యాల జిల్లా కేంద్రంలో పీఎస్ఆర్ నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఆవరణలో మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్, హెడ్ మాస్టర్ సుధాకర్, తదితరులు ఉన్నారు.

వీగిన అవిశ్వాసం

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 6: క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ అర్రం విద్యాసాగర్‌రెడ్డిపై కౌన్సిల్ ప్రవే శపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని ఆర్డీవో వాడాల రాములు మంగళవారం ప్రక టించారు. అవిశ్వాసంపై తీర్మానంపై రెండు సార్లు సమావేశం నిర్వహించినప్పటికీ 22 మందిలో 13 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. నిబంధనల ప్రకారం మరో ఇద్దరు తక్కువగా ఉండడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ఆర్డీవో వాడాల రాములు ప్రకటించారు. ఒక వర్గంలో 13 మంది కౌన్సిలర్లు ఉండగా, మరో వర్గంలో 9 మంది కౌన్సిలర్లు ఉన్నా రు. దీంతో కోరం లేక అర్రం విద్యాసాగర్ ప్రవేశపెట్టిన అవి శ్వాస తీర్మానం వీగిపోయింది

వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 6: భువనగిరి ఎస్సీ వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినుల మృతి ఘటనలో వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయా లని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లీసాగర్ డిమాండ్ చేశారు. విద్యార్థినుల మృతిపై అనేక అనుమా నాలున్నాయని, సమగ్ర విచారణ చేయించా లని డిమాండ్ చేశారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 6: భువనగిరి ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థినుల మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్‌కుమార్ డిమాండ్ చేశారు. వసతిగృహాల్లో పటిష్ట భద్రత కల్పించాలని తెలిపారు.

ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

తాండూర్, ఫిబ్రవరి 6 : యువభారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని తంగళ్లపల్లి హైస్కూల్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది.రాము కూతురు వర్ణ జన్మదినం సందర్భంగా సహాయం అభి నందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్ మల్లేశం, ఫౌండే షన్ ముఖ్య సభ్యులు జీవన్, రోషన్, ఆనం ద్, మణికిరణ్, యువకుమార్, సురేశ్, అనిల్, జ్ఞానేశ్వర్, ధను పాల్గొన్నారు.

బాల్క సుమన్‌పై ఫిర్యాదు

కాసిపేట, ఫిబ్రవరి 6 : సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై చర్యలు తీసు కోవాలని పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ బూర రవీందర్‌కు కాంగ్రెస్ నాయకులు దుర్గం గోపాల్, ముత్తె భూమయ్య, జైన శ్రీని వాస్, తదితరులు ఫిర్యాదు చేశారు.

కాసిపేట, ఫిబ్రవరి 6 : కాసిపేట మండలం లోని కొండాపూర్ యాప చౌరస్తాలో మంగళవారం కాంగ్రెస్ మండల అధ్య క్షుడు వేముల కృష్ణ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మను దహనం చేశారు.

ఉన్నత లక్ష్యమే విజయానికి పునాది

కోటపల్లి, ఫిబ్రవరి 6 : ఉన్నత లక్ష్యమే విజయానికి పునాది అని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపు ణులు దోమల నాగేం